నవతెలంగాణ
మెదక్
1
సోమవారం 30 డిసెంబర్ 2024 www.navatelangana.com

దుర్గామాతను దర్శించుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ-పాపన్నపేట

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాతను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి రాక సందర్భంగా వేద పండితులు ఆయనకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయన వ్యక్తిగత కార్యదర్శి ఏడుపాయలలో నిర్వహించిన విందుకు మంత్రి హాజరైనట్లు సమాచారం. ఇదిలాఉండగా ఆదివారం సెలవు దినం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఏడుపాయలకు చేరుకొని దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఓడిబియ్యం, తలనీలాలు, కుంకుమార్చనలు, బోనాలు సమర్పించి మొక్కుకున్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, బ్రహ్మాచారి, వరుణాచారి, బత్తిని రాజు, నర్సింలు తదితరులు ఏర్పాటు చేశారు, ఏడుపాయలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు.

మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



నవతెలంగాణ కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ప్రసాదాలను అందించి మండపంలో ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, అధికారులు తదితరులు ఉన్నారు.

అమిత్‌షా తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

- రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలో భాగంగానే అనుచిత వ్యాఖ్యలు
- సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



నవతెలంగాణ-సంగారెడ్డి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే బేషరతుగా వెనక్కి తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య అన్నారు. వామపక్షాల కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం స్థానిక కేవల్ కిషన్ భవన్ నుంచి కలెక్టరేట్ వరకు సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వ ర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, జిల్లా కార్య దర్శి గొల్లపల్లి జయరాజు మాట్లడుతూ.. పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను తీవ్రంగా కలిసి వేశాయన్నారు. అందుకు అమిత్ షాను మంత్రి పదవి నుంచి తక్షణం బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్లో అమిత్ షా మాట్లాడుతూ 'అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అని తలిచేకంటే దేవుళ్లని తలిస్తే స్వర్గానికి పోతారు' అంటూ వ్యాఖ్యానించడం దుర్మార్గమన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతం కాదని బీజేపీ, ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతంలో భాగమేనన్నారు. దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల ప్రజలను వేలఏండ్లుగా బానిసలుగా మార్చిన అగ్రకుల మనుస్మృతిని తీసుకురావాలనే ఉద్దేశంతో.. పదేపదే రాజ్యాంగంపై, అంబేద్కర్ పై బీజేపీ, ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారన్నారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండించకపోగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థించే విధంగా మాట్లాడడం బాధాకరమన్నారు. సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు రహమాన్ మాట్లాడుతూ.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసేదా కా వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరా టాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, కృష్ణ, అశోక్, రాజయ్య, అర్జున్, బాలరాజు, పద్మమ్మ మంజుల, రాధిక, మల్లమ్మ జయ తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో తనిఖీలు



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాల్లో నార్కోటిక్స్, డ్రగ్స్ గంజాయి వినియోగించే ప్రాంతాల్లో సిద్దిపేట పోలీస్ హెడ్ క్వార్టర్ నుంచి వచ్చిన డీఓజి స్క్వాడ్, ఎస్సై అసీఫ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ప్రజల్లో అవగాహన కల్పించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని సలాక్ పూర్, గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2004-2005 లో 10వ తరగతి పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ ఉపాధ్యాయులను. ఘనంగా శాలువా మెమొంటలతో సన్మానం చేశారు. అనంతరం తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బాలికను ఉన్నతంగా చదివించాలి

-సామాజిక నాయకులు ప్రతాప్ జెర్ర



నవతెలంగాణ-మిరుదొడ్డి


ప్రతి బాలికను ఉన్నత చదువు చదివించి దేశానికి వెలులిచ్చే విధంగా ప్రతి ఒక్కరు చేయాలని సామాజిక కార్యకర్త జెర్ర ప్రతాప్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆడబిడ్డల చదువు దేశానికి వెలుగు అనే ఉద్దేశంలో భాగంగా బాలికల చదువు పూర్తి అయినప్పుడే ఈ దేశం అభివృద్ధి పంతాలో నడుస్తుందని బాలికలకు విద్య నేర్పించడం ఫలితంగా ఉండాలన్నారు. కస్తూరి కస్తూర్బా పాఠశాలలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహచారు. ఈ సమావేశంలో విద్యార్థినిలు 500 మందికి పైగా, టీచర్లు పాల్గొని అందులో ఉన్న టీచర్లు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ పాఠశాల చదివే ఉపాధ్యాయుల హక్కులను కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ప్రతి బాలిక ఆరోగ్య, విద్య ఉపాధి చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థితో తల్లిదండ్రుల సహకారంతో ప్రతి ఒక్కరికి అండగా ఉండాలని చేశారు. బాల్య వ్యవహారాలు జరగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా బండ మల్లన్న కళ్యాణం



నవతెలంగాణ-మిరుదొడ్డి : కోరిన కోర్కెలు తీర్చే కోర మీసాల బండ మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన మల్లన్న కల్యాణం అక్బరుపేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామ శివారులోని బండ మల్లన్న ఆలయం వద్ద ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయం ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై భ్రమరాంబిక దేవి, పద్మాలదేవి, రత్నాంగి దేవి, బలిజ మేడలాదేవి, కేతలాదేవిని మల్లన్న కల్యాణం చేసుకొగా, వధువుల తరఫున మహాదేవుని వంశస్థులు కన్యాదానం చేయగా వరుడి తరఫున పడిగన్నగారి వంశస్తులు కన్యాదానం స్వీకరించారు. ఒగ్గు పూజారి జంగం కొమురయ్య మంత్రోచ్చారణతో కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మెన్ లింగాల వెంకట్ రెడ్డి తరుపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అర్చకులు సమర్పించారు. కల్యాణ మహోత్సవంలో వీరారెడ్డిపల్లి గ్రామ పెద్దలు, కమిటీ మెంబర్లు హాజరు అయ్యారు. కన్నుల పండుగగా జరిగిన మల్లన్న కల్యాణం తిలకించడానికి భక్తులు, శివసత్తులు బారులు తీరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కాసర్ల గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బ్యారం నర్సింలు, కోశాధికారి మహంకాళి బాలకృష్ణ , కార్యదర్శి చిన్నారమని నర్సయ్య , సంయుక్త కార్యదర్శి జంగం వెంకటి,ఆలయ సలహా దారులు వంజరి నర్సింలు, ప్రచార కమిటీ సభ్యులు రెడ్డిపల్లి ప్రవీణ్ రెడ్డ, ఆలయ కమిటీ మెంబర్లు జంగం ఎల్లయ్య, ఈరమైన నర్సింలు,దొమ్మట రాములు, బైకరి నర్సింలు, బైండ్ల ఎల్లేషం, క్యాసర్ల రాజు, తోడంగల పోషయ్య, బైకరి వేణు,గొల్ల రాజు, పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులపై మతోన్మాదుల దాడి పట్ల ఖండన



నవతెలంగాణ-నంగునూరు

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములుపై మతోన్మాద మూకలు, భక్తి ముసుగు వేసుకుని ఉద్దేశపూర్వకంగా చేసిన దాడిని ఖండిస్తున్నట్లు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్ర భాను, జిల్లా కార్యదర్శులు దేవర మల్లయ్య ఎనగందుల మనీష్ కుమార్‌లు తెలిపారు. ఆదివారం నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 21 న పాఠశాల విద్యార్థులను లెక్కలు అడిగిన పాపానికి సరిగా లెక్కలు అప్పచెప్పనందుకు, విద్యార్థిని పక్కకు నిలబెట్టినందుకు ఈ సంఘటన జరుగవచ్చొని భావించారు. ప్రతిగా కాలితో అయ్యప్ప మాల వేసుకున్న స్టూడెంట్ ను తన్నాడనే దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసి 23 వరకు ప్రణాళిక బద్ధంగా అతనిపై దాడి చేసి, క్షమాపణ చెప్పినా వినకుండా అక్కడున్న మాలను ధరించిన విద్యార్థి, ఇతర స్వాముల కాళ్లను మొక్కించడం అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ దాడి విషయాన్ని ప్రభుత్వ యంత్రాంగం సీరియస్‌గా తీసుకొని నిందితులపై కేసులను నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కొత్త ఏడాది మార్చిలోపు 50 శాతం పీఆర్‌సీని ప్రకటించాలి

- పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

కొత్త ఏడాది మార్చిలోపు 50 శాతం పీఆర్సీ ప్రకటించాలని పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా శాఖ క్యాలెండర్‌ను సిద్దిపేట పీఆర్టీయూ భవన్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయుల సమస్యలన్నింటిని ప్రభుత్వం పరిష్కరించాలని, నాణ్యమైన విద్య విద్యార్థులకు అందాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగులంతా మంచి పీఆర్సీ కోసం ఎదురు చూస్తున్నారని, నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, ఉపాధ్యాయుల బిల్లులను పెండింగ్లో ఉండడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని, సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె విరమింపజేసి వెంటనే వారికి మినిమం టైం స్కేల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయులకు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు కార్పొరేట్ హాస్పిటల్లలో రూ. లక్షలు ఖర్చవుతున్నాయని, ఉపాధ్యాయ, ఉద్యోగులందరికీ బేషరతుగా అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ పథకాన్ని రద్దుచేసి, అందరికీ ఓపిఎస్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, నాయకులు విజయాశుభాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పద్మ, సుజాత, రమాదేవి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పవన్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలు మరింత ముందుకు తీసుకెళ్తాం

మహాసభల ఆహ్వాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్



నవతెలంగాణ-పటాన్‌చెరు

సీపీఐ(ఎం) ప్రజా పోరాటాలను మరింత ముందుకు తీసుకువెళ్తామని మహాసభల ఆహ్వాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ అన్నారు. మహాసభల సందర్భంగా ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక భవన్‌లో పార్కర్ యూనియన్ కార్మికులు మల్లికార్జున్‌కు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పోరాటలను బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్ర మహాసభలను జయప్ర దం చేయాలని ప్రజలు, కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలపై నిత్యం ఉద్యమిస్తున్న పార్టీ సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు. లేబర్ కోడ్‌లపై నిరంతర ఉద్యమించిందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సమస్యలపై పోరాడు తున్నదన్నారు. సీపీఐ(ఎం) నాయకత్వం వహిస్తున్న చోటనే కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తున్నారన్నారు. కాగా సంగారెడ్డిలో తొలిసారిగా జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను కార్మిక వర్గం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య, పరిశ్రమ కార్మికులు పోచయ్య, శ్రీనివాసరావు, సాయిలు, అంజయ్య, పాపయ్య కార్మికులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

- చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం



నవతెలంగాణ-తొగుట

చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట టాస్క్ ఫోర్స్, తొగుట పోలీసుల హెచ్చరించారు. ఆదివారం తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో కొంత మంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, తొగుట పోలీసులు వెళ్లి రైడ్ చేశారు. గ్రామానికి చెందిన నరేశ్ల చంద్రారెడ్డి, నర్మెట నారాయణ, నరెడ్ల ప్రవీణ్, బూర శ్రీనివాస్, నందవరం వెంకటేష్ గౌడ్, చిట్టి కరుణా కర్ 6 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 20,560, 4 మొబైల్ ఫోన్లు, 5 సైకిళ్ళు మోటార్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో, ఫామ్ హౌసెల్లో, ఇళ్లల్లో, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే కటిన చర్యలు తీసుకుం టామన్నారు. గ్రామంలో సమాచారం తెలిస్తే సిద్ది పేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని అన్నారు. సమా చారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంటాయ ని చెప్పారు. తొగుట పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినట్లు తెలిపారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- మాజీ డీఎస్పీ, ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం.గంగాధర్



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

తెలంగాణ సమగ్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కలెక్టరేట్ కార్యాలయం వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు, కాంట్రాక్టు ఉద్యోగుల రిజర్వేషన్ కొరకు నిరవధిక సమ్మెలో భాగంగా 20వ రోజు సమ్మె కార్యక్రమం చేపెట్టడం జరిగింది. రేవంత్ రెడ్డి సమక్షంలో ఏడాది పూర్తయినా కూడా సమస్యను ఇచ్చినటువంటి హామీని పరిష్కరించలేదు. న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలి. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మెకు దిగడం జరిగిందన్నారు. వెంటనే పరిష్కరించని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో గాంధీజీ మాదిరిగా టోపీ ధరించి నిరసన తెలియజేసినారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి మాజీ డీఎస్పీ, ఎమ్మెల్సీ అభ్యర్థి మధనం గంగాధర్ మాట్లాడుతూ మా తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని గవర్నమెంట్ దగ్గర మీ యొక్క ప్రతిపాదనను పంపిస్తామన్నారు. పీఆర్టీయూ భూంపల్లి మండల బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు రాజిరెడ్డి, అక్బర్పేట-భూంపల్లి పీఆర్‌టీయూ అధ్యక్షులు సిద్ది వెంకటేష్ శిబిరం వద్దకు వచ్చి నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జాలిగాం బాలకిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి డ్యాగ నవీన్ కుమార్ రాష్ట్ర నాయకులు సురేందర్, కృష్ణవేణి, కోశాధికారి సోప్పరి కరుణాకర్ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి జిల్లా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు చట్టంలో ఉన్నట్టు ప్రోటోకాల్ పాటించాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి

ఆలయం వద్ద మల్లన్న సన్నిధిలో రాజకీయాలు చేయదల్చు కోలేదని ఆలయ అధికారులు చట్ట ప్రకారమే ప్రోటోకాల్ పాటించి ఉంటే బాగుండేదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణానికి వచ్చిన సందర్భంలో కళ్యాణ వేదికపై కూర్చోవడానికి ప్రోటోకాల్ ఉన్న కార్యకర్తలతో కలసి వీవీఐపీ గ్యాలరీలో కూర్చొని మల్లన్న కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆలయం వద్ద కొంత మంది కావాలని రాజకీయం చేస్తున్నారని, దాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నా నన్నారు. చట్ట ప్రకారం నడుచుకుంటే అందరికీ మంచిదని అన్నారు. మల్లన్న కళ్యాణాన్ని ఇంకా బ్రహ్మాండంగా జరిపించాలన్నదే నా అభిప్రాయమని అయితే దేవుడి విషయంలో రాజకీయం చేయదల్చుకోలేదని పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. అంగరంగ వైభవంగా జరిగే కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి వేలాది మంది భక్తులు వచ్చేవారని, ఈ సారి భక్తుల సంఖ్య తగ్గిందని, మల్లన్న కల్యాణాన్ని ఇంకా బ్రాహ్మండగా జరపాలన్నారు. రాజకీయాలకు తావు లేకుండా పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు మంత్రులు, ఎమ్మెల్యేలు తీసుకుని వెళ్లాల్సింది ఉందని కానీ, ఇవాళ ప్రోటోకాల్ లేకుండా 'మేం మాత్రమే తీసుకెళ్తామని అధికారులు అన్నారని, దాని గురించి వివాదం చేయకుండా భక్త జనులతో కూర్చొని స్వామివారి కళ్యాణాన్ని వీక్షించామని తెలిపారు. వచ్చే ఏడాది వరకు మల్లన్న కళ్యాణ విషయంలో మౌళిక వసతులు, సౌకర్యాలు పెంచి భక్తులు ఎక్కువగా వచ్చేలా చూడాలని అధికారులకు సూచించారు. అందుకే ఒక్క మాట మాట్లాడకుండా భక్త జనులతో ఉండి అధికారులు ఏం చెప్పారో అదే పాటించామని చెప్పారు.



మా ఇంటి ఇలవేల్పు కొమురవెల్లి మల్లన్న

-మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర

మా ఇంటి ఇలవేల్పు కొమురవెల్లి మల్లికార్జున స్వామి అని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మాల్లారెడ్డి అన్నారు. ఆదివారం కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణానికి హజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది స్వామి వారి కల్యాణానికి హజరవుతానని స్వామి వారి కృపతో ఇంతటి వాడినైనని తెలిపారు. అదే విధంగా స్వామి కృపతో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాల అన్నారు.

సంతక సంకల్పం

నవతెలంగాణ- రాయపోల్

రెండు నిట్టాళ్ల ఆరు గుంజల దొడ్డి
మనసున్న మనుషులు కట్టిన పెంకుటిల్లు
రెండెకరాల భూమి తరాల నుండి
వారసత్వంగా అందుకొని
బతుకు బండి లాగుతున్న నాయిన
రెండు ఉంగుటాలు తెగిన తోలు చెప్పులతోనే
చుట్టాల ఊర్లన్ని తిరిగి వచ్చేటోడు
ఎవ్వలేన్ని మాటలు అన్నా
మన తలరాతని సాగిపోయేటోడు
భూమి మీద చేతులేసి కాయ కష్టం చేసి
బొక్కలన్నీ నుశినుశి జేసుకున్నడు
ఆయన కష్టమే నా సంకల్పబలం
పొలం ఇరువాలు దున్ని కాళ్ల నొప్పులతో
మోకాళ్ల కడుపులోకి మలుసుకొని పడుకున్న నాయిన
మోకాలు లోతు బురదలో వంగి నాట్లేసి
మధ్యరాత్రి నడుం నొప్పితో విలవిలలాడిన అమ్మ
ఒరాలు తొవ్వితే బొక్కలు వొదలైన నాయిన
పచ్చి గడ్డిమోపు మూసుకొచ్చినప్పుడు
మాట పెగలనివ్వని వెన్నుపూసల నొప్పి
దెబ్బలు తగిలినప్పుడు ఉడుకన్నం
మసి గుడ్డలో పెట్టి కాపుకున్న సందర్భాలు
ధోతి కట్టుకొని సుట్ట చేతుల పట్టుకొని
ఆఫీసుల పనుల కోసం పోతే
గేటు బయట నిలబెట్టి చులకనగా చూసిన ఎమ్మార్వో
బ్యాంకు మెట్లు ఎక్కనివ్వని మేనేజర్లు
ఇన్ని అవమానాలు ఎన్నో అవహేళనలు
మూటగట్టుకొని కూడా ఇసుమంతా
ఆత్మవిశ్వాసం కూడా కోల్పోని నాయన
ఇవన్నీ చూసినంకనే
సంకల్పం బలపడింది
కలను సాకారం చేసింది
పేరు సంతకంగా మారింది



చెన్న రాజు
9908010610

విద్యావ్యవస్థపై చిన్న చూపెందుకు..?

- ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మచ్చ బాబు
- సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రములోనీ కస్తూర్బా పాఠశాలను ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మచ్చ బాబు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన ఏర్పడి ఏడాది గడుస్తున్న విద్యా వ్యవస్థ గాడిలో పడలేదని మండిపడ్డారు. ఆ పాఠశాలలో 209 మంది విద్యార్థులు చదువుకుంట ఎన్నారని, దాదాపు గత 20 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తుండడంతో పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పాఠాలు భోధించే వారు లేక ఏమి చేయాలో తెలియని అయోమయంలో విద్యార్థులు ఉన్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కి పునాది లాంటి పదో తరగతి పరీక్షలు కేవలం రెండు నెలల గడువు మాత్రమే ఉండడంతో పాఠాలు బోధించే ఉపాధ్యాయులే రోడ్డుపై కూర్చుంటే చదువు చెప్పేది ఎవరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పరీక్షల సమయంలో ఇదే పరిస్థితి ఉంటే విద్యార్థుల జీవితాలు అంధకారం అవుతాయి కాబట్టి రేవంత్ రెడ్డి సర్కారు ఇప్పటికైనా స్పందించి సమగ్ర శిక్షా ఉద్యోగుల హామీలను పున్హ పరిశీలించి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థ పై చిన్నచూపు ఎందుకని అన్నారు. ఉపాధ్యాయులు విధులకు వెంటనే హాజరు అయ్యేవిదంగా చూడాలని అన్నారు.

పొలంలో పడి రైతు మృతి

నవతెలంగాణ-మర్కుక్



పొలం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు పోలం పడి రైతు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన మర్కుక్‌లో ఆదివారం మృతిచెందాడు. గ్రామస్థులు కథనం ప్రకారం మర్కుక్ గ్రామానికి చెందిన పదీరు నర్సింలు (50) తనకున్న పొలంలో వ్యవసాయం చేస్తూ, గ్రామంలో దిన సరి కూలిగా ఎలక్ట్రిసిటీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తుంటాడు. ఆదివారం తనకున్న పొలంలో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు పోలం పడి మృతి చెందాడు. ఇది గమనించిన చూట్టూ పక్కల రైతులు కుటుంబ సభ్యులుకు సమాచారం అందజేశారు. పోలం వద్దకు వెళ్లి చూసేసరికి అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు, విద్యుత్ అదికారులు మన్నె శ్రీనివాస్ రూ. 2500 ,రంగస్వామి రూ. 2500 , గంగుల కుమార్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఆత్మ కమిటి మాజీ డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, నాయకులు లింగం, తదితరులున్నారు.

భూమ్ముండేశ్వర ద్వితీయ వార్షికోత్సవంలో పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని భూమ్మొండేశ్వర ద్వితీయ వార్షిక మహోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై భూమ్మొండేశ్వర విగ్రహానికి పూలమాలవేసి కురుమ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, బాపు మల్‌శెట్టి యాదవ్ గౌరై పెంపకం దారుల రాష్ట్ర అధ్యక్షులు, డోవుర్ సంగన్న న్యాయవాది, సంజు పటేల్ మాజీ సర్పంచ్, లక్ష్మి పైడిపల్లి మాజీ సర్పంచ్, నరేష్ యాదవ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్ గుండేశ్వర వార్షికోత్సవంలో పాల్గొన్న ఎంపీ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో గల బొమ్ గొండేశ్వర ద్వితీయ వార్షిక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే.శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అప్పారావు షేట్కార్ హాజరయ్యారు. బొమ్ గొండేశ్వర విగ్రహానికి పూలమాలవేసి కురుమ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, లొండే నర్సింలు, భూమ గొండ, పండరి, నాయకులు కిష్టయ్య మాస్టర్,సంజీవ్ కుమార్, జైపాల్, సంతోష్, గోపాల్, భూమయ్య సతీష్, విట్టల్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పీఏ శ్రీధర్ రిసెప్షన్‌కు హాజరైన మంత్రి

నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తన పీఏ శ్రీధర్ రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం ఏడు పాలయల దేవస్థానం వద్ద జరిగిన రిసెప్షన్‌కు హాజరై, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 26న వారి వివాహం జహీరాబాద్ ప్రాంతంలో జరిగింది. మంత్రి బిజీగా ఉండడంతో రిసెప్షన్ కు వెళ్లినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



మల్లిఖార్జున ఆలయాన్ని దర్శించుకున్న మఠం బిక్షపతి

నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని శివంపేట గ్రామంలో గల మల్లిఖార్జున ఆలయాన్ని రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మఠం బిక్షపతి ఆదివారం సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం స్థానిక బీఆర్ఎస్ నాయ కులు ఆయన్ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బసంత్ రెడ్డి, బేగరి కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అజర్ మదిని సన్మానించిన తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్

జమాత్ ఉల్మాయే హింద్ ఉపాధ్యక్షులు హజ్రత్ మౌలానా సయ్యద్ అసద్ మదని కుమారుడు సయ్యద్ అజర్ మదిని టిజీఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ ఆదివారం సన్మానించారు. సయ్యద్ అజ్హర్ మదని హైదరాబాద్ నుంచి హద్నూర్ వెళ్తుండగా రంజోల్ మదర్సను సందర్శించిన సందర్భంగా తన్వీర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాసిత్, ముబీన్ ఆఫీసబ్, మదర్స పెద్దలు పాల్గొన్నారు.

ఫరీదొద్దిన్ వర్ధంతి సందర్భంగా నేడు పండ్ల పంపిణీ

నవతెలంగాణ-జహీరాబాద్

మాజీ మంత్రి స్వర్గీయ ఎండి ఫరీదొద్దిన్ మూడో వర్ధంతి సందర్భంగా నేటి (సోమవారం) ఉదయం 11 గంటలకు స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన అభిమానులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అభిమానులు, శ్రేయోభిలా షులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.



7వ తరగతి పూర్వ విద్యార్థుల సిల్వర్‌జూబ్లీ వేడుకల

నవతెలంగాణ-సదాశివపేట

శ్రీ సరస్వతి శిశుమందిర్ 1998-99 సంవత్సరం 7వ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 25 ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం సిల్వర్ జుబ్లీ వేడుక నిర్వహించారు. ప్రపంచంలో అన్ని బంధాల్లో స్నేహబంధం గొప్పదని.. సిల్వర్ జుబ్లీ వేడుకలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి పాఠశాల ప్రధానాచార్యులు కారం వీరయ్య, అంజనేయులు, అంజిరెడ్డి, బద్రప్పగ, నర్సింలు గౌడ్, కార్యాలయం నర్సింలు, సుశీల ,విజయ్‌కుమార్, ప్రస్తుత ప్రధానాచార్యులు సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-వట్‌పల్లి

కడుపునొప్పితో భరించలేక మూడ్రోజుల క్రితం పురుగుల మందు తాగిన వ్యక్తి ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని నాగులపల్లిలో జరిగింది. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పెద్దపుల్లగొని సాయిలు గౌడ్(51) గత 20 ఏండ్లుగా దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ, షుగర్, కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. అయితే కడుపునొప్పి భరించలేక మూడ్రోజుల క్రితం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వచ్చే సరికి నురుగులు కక్కుతుండడంతో.. వెంటనే సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న అతడు పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందాడు. కాగా మృతని కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు వట్‌పల్లి ఎస్ఐ విట్టల్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-జహీరాబాద్

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన బుచినెల్లి గ్రామ శివారులో ఆదివారం జరిగింది. చిరాకుపల్లి ఎస్సై రాజేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బుచినేల్లీ గ్రామ శివారులో ఓం లెజిస్టిక్ సమీపంలో హైదరాబాద్ వైపు నుంచి ముంబయి పోయే జాతీయ రహదారి-65 పై నడుచుకుంటూ వెళ్తున్న గుర్తుతెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని వయస్సు 30 నుంచి 35 ఏండ్ల మధ్య ఉంటుందని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని జహీరాబాద్‌లోని మార్చురీ గదిలో భద్రపర్చినట్టు చెప్పారు. బుచినేల్లీ గ్రామ సెక్రెటరీ అంబిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామన్నారు. కాగా మృతుడు నలుపు రంగు ప్యాంటు, గులాబీ రంగు గీతాల షర్టు, ఎరుపు రంగు బనియన్‌లు ధరించి ఉన్నాడన్నారు. ఎవరైనా గుర్తుపడితే చిరాకుపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

జనవరి 12న వివేకానందా విగ్రహావిష్కరణ

- యువజన వారోత్సవాలను పురస్కరించుకొని టోర్నమెంట్స్
- ప్రథమ బహుమతి రూ.50 వేలు, ద్వితీయం రూ.30వేలు, తృతీయ బహుమతి రూ.15 వేలు
- సీజేఆర్ ట్రస్ట్ చైర్మెన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మెన్ చిమ్ముల నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-గుమ్మడిదల

యువతకు ఆదర్శం స్వామి వివేకానంద అని.. మండల కేంద్రంలో జనవరి 12 వివేకానందా విగ్రహావిష్కరణ చేపట్టనున్నట్టు స్వచ్ఛంద సంఘ సేవకర్త సీజేఆర్ ట్రస్ట్ చైర్మెన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మెన్ చిమ్ముల నరేందర్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా యువజన వారోత్సవాలను పురస్కరించుకొని గుమ్మడిదల ప్రాథమిక పాఠశాల క్రీడా మైదానంలో ఓపెన్ టు ఆల్ వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ క్రీడల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30వేలు, తృతీయ బహుమతిగా రూ.15 వేలతో పాటు ఇతర బహుమతులను కూడా అందజేస్తామన్నారు. ఈ క్రీడోత్సవాలు జనవరి 10,11, 12తేదీల్లో జరుగుతాయన్నారు. జనవరి 12న సాయంత్రం 07:00 గంటలకు స్వామి వివేకానంద నూతన విగ్రహ ప్రతిష్టాపన అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందన్నారు. పాల్గొనే జట్లు జనవరి 8 సాయంత్రం లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. తొమ్మిదో తారీఖున సాయంత్రం నాలుగు గంటలకు డ్రా తీస్తారన్నారు. వాలీబాల్ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.1000 అని.. రిజిస్ట్రేషన్ కోసం సంగారెడ్డి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ.కృష్ణ 8019230338, 9849109338ను అలాగే కబడ్డీ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.1000 అని.. రిజిస్ట్రేషన్ కోసం ఏ.విష్ణువర్ధన్ రెడ్డి 9885229962ను సంప్రదించాల న్నారు. క్రీడా నిర్వాహణలో అనివార్య కారణాలవల్ల ఏమైనా అభ్యంతరాలు వస్తే.. రెఫరీస్ దే తుది నిర్ణయం అని.. అందరూ నియమ నిబంధనలను పాటిస్తూ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. వచ్చిన క్రీడాకారు లకు భోజన వసతి, అకామిడేషన్ ఉంటాయన్నారు. అభ్యంతరాలు ఉంటే క్రీడా నిర్వహణ కమిటీ సభ్యులదృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మొగులయ్య, మాజీవార్డు సభ్యులు కె.రవీందర్‌రెడ్డి, పడమటి లక్ష్మారెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి, చెన్నంశెట్టి ఉదయ్ కుమార్, ఏ.విష్ణువర్ధన్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, భాస్కర్‌రెడ్డి, సూర్యనారాయణ, సుధాకర్ రెడ్డి, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



మానసిక ఉల్లాసంతోపాటు శరీర ధారుడ్యానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-ఝరాసంగం

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర ధారుడ్యానికి దోహదపడతాయని ఝరాసంగం ఎస్ఐ నరేష్ అన్నారు. ఝరాసంగం మండల పరిధిలోని కమల్‌పల్లిలో హనుమన్న పాటిల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను మండల యువనాయకులు విజయ్ పాటిల్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు సద్దాం, జావీద్, ఇసాం, కాజాలను ఎస్ఐ అభినందించారు. మొదటి రోజు సింగీతం, ఝరాసంగం జట్టుల క్రీడాకారులు పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు జగదీశ్వర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజీజ్, నాయకులు ఏజాజ్ బాబా, ఆఫీస్, నర్సింలు, శేఖర్ రెడ్డి, మాణిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రెసా జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సెర్వీసెస్ అసోసియేషన్, రాష్ట్ర కార్యవర్గ నిర్ణయం మేరకు రాష్ట్ర కోఆర్డినేటర్ నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ట్రెసా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ట్రెసా అలుపెరుగని పోరాటం చేస్తున్నదన్నారు. సంగారెడ్డి జిల్లా ట్రెసా నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియచేస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వ్యక్తిగత ప్రయోజనాలు పక్కన పెట్టి పనిచేయాలని సూచించారు. రెవెన్యూ వ్యవస్థలో ఎన్ని సంఘాలు వచ్చినా, ట్రెసా మాత్రమే గట్టిగా నిలబడి పని చేస్తుందన్నారు. ట్రెసా కృషి వల్లనే జూనియర్ అసిస్టెంట్ టు సీనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ టు నాయబ్ తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ టు తహసీల్దార్, తహసీల్దార్ టు డిప్యూటీ కలెక్టర్ ప్రమోషన్లు ఇప్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ శాఖను నిర్వీర్యం చేయాలని చూసింద న్నారు. ప్రస్తుత ప్రభుత్వం రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేసి రైతులు, ప్రజల రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తుందని ఆ వైపుగా ఉద్యోగులు సహకరించాలని కోరారు. అనంతరం ట్రెసా సంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా కె. గంగాధర్ రావ్, కార్యదర్శిగా యమ్. కిరణ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు, పి.దశరథ్, కోశాధికారిగా కె. బాలరాజు (23) మందితో నూతన కమిటీని ఎన్నికల అధికారి నారాయణరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, ఖేడ్, జహీరాబాద్ డివిజన్‌ల, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



కార్మిక సంక్షేమంలో శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆదర్శం

నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్మిక సంక్షేమంలో అందరికీ ఆదర్శంగా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ నిలుస్తున్నదని పటాన్‌చెరు మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ 40వ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కార్మికులకు చెస్, క్యారమ్స్ పోటీలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో హనుమంత్‌రెడ్డి పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒక ప్రయివేట్ పరిశ్రమలో 40 ఏండ్ల పాటు ఒకే నాయకత్వంలో సీఐటీయూ అనుబంధంగా యూనియన్ కొనసాగడం ఎక్కడా సాధ్యపడదని.. వేతనాలు, సౌకర్యాలు సాధించడం అనేది అభినందనీయమన్నారు. కార్మిక సంక్షేమంతో పాటు అనేక సామాజిక, సంఘీభావ కార్యక్ర మాలు నిర్వహించడంలో జిల్లాలో శాండ్విక్ ఎంప్లాయిస్ యూని యన్ అగ్రభాగాన నిలుస్తుందని కొనియాడారు. నిత్యం పనివత్తిడి ఎదుర్కొనే కార్మికులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చెప్పారు. మైత్రి క్రికెట్ క్లబ్ కి శాండ్విక్ యూనియన్ తన తోడ్పాటు అందించిందని అలాగే భవిష్యత్తులో మైత్రి క్రికెట్ క్లబ్ నుండి ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైత్రి క్రికెట్ క్లబ్ కార్యవర్గ సభ్యులతో పాటు శాండ్విక్ యూనియన్ నాయకులు పి. పాండురంగా రెడ్డి, ఎమ్. మనోహర్, ఎ. వీరారావు, హెచ్. వెంకట్రావు, సదాశివ రెడ్డి, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.



బీజేపీ విధానాలతో మహిళలపై పెరుగుతున్న దాడులు

- మహిళల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నది కమ్యూనిస్టులే..
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు జ్యోతి



నవతెలంగాణ-అమీన్‌పూర్

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ విధానాలతో మహిళలపై దాడులు పెరుగుతున్నాయని.. మహిళలకు రక్షణ లేకుండా పోతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు టి.జ్యోతి ఆరోపించారు. పార్టీ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా బీరంగూడ లో 'మహిళల సమస్యలు ప్రభుత్వ విధానాలు' అనే అంశం మీద ఆదివారం ఏర్పాటు చేసిన సెమినార్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో మహిళలపై పెద్ద ఎత్తున దాడులు పెరుగుతున్నాయని, రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. ముఖ్యంగా బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు తీవ్ర హింసకు గురవుతున్నారని, రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళా సమస్యల మీద నిరంతరం పోరాడుతున్నది కమ్యూనిస్టులేనని అన్నారు. పసి పిల్లల నుండి పండు ముసలి వరకు భద్రతాభావంతో జీవనం కొనసాగిస్తున్నార న్నారు. విద్యార్థినులు, మహిళా ఉద్యోగులు, కార్మికులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాయన్నారు. పెట్టుబడిదారులకు బూర్జువా భూస్వాములకు అండగా నిలబడుతూ వారు చేసున్న దౌర్జన్యాలను పట్టించుకోకుండా వారికి అండగా నిలబడుతున్నార న్నారు. ప్రతిరోజు మహిళలు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రోడ్లపై ధర్నాలు రాస్తారోకోలు నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. ప్రజా సంఘాలు, వామపక్షాలు, కమ్యూనిస్టులు, ప్రధానంగా వారి హక్కుల రక్షణగా నిలబడుతూ పోరాటాలు సాగిస్తున్నారన్నారు. జనవరిలో జరిగే రాష్ట్ర మహాసభల సందర్భంగా మహిళా సమస్యలపై చర్చించి వారికి జరుగుతున్న వివక్షత మీద పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు నాయిని లలిత, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జి సునీత, అమీన్పూర్ మండల అధ్యక్షురాలు ఇ.మల్లేశ్వరి, పద్మావతి, లక్ష్మి, అనురాధ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే ప్రజా సమస్యల పరిష్కారం

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య
- బానూర్‌లో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం



నవతెలంగాణ-పటాన్‌చెరు

కమ్యూనిస్టులతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, నేడు ప్రపంచమే కమ్యూనిస్టుల వైపు చూస్తున్నదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.రాజయ్య అన్నారు. పార్టీ రాష్ట్ర మహాసభ ల సందర్భంగా బానూర్‌లో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిస్టులు లేకపోతే ప్రజలకు భవిష్యత్తు లేదన్నారు. కమ్యూనిస్టుల వైపు ప్రపంచ మొత్తం చూస్తున్నదని, కమ్యూనిస్టులు ఉన్నచోటనే సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, దక్షిణ అమెరికా, చైనా క్యూబ, వియత్నం తదితర దేశాల్లో రోజురోజుకు కమ్యూనిస్టులు బలపడుతున్నారన్నారు. పెట్టుబడి దేశాల్లో ప్రజా సమస్యలు పరిష్కారం కావన్నారు. ఎన్ని సిద్ధాంతాలు వచ్చినా మార్క్సిజంను మించిన సిద్ధాంతం లేదన్నారు. మిగతా దేశాలు ప్రజాసమస్యలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, అవనీతి, ఉగ్రవాదం, పేదరికం, ఆత్మహత్యలు, విద్యా వైద్యం అందకపోవడం, ఆత్మహత్యలతో విలవిల లాడుతున్నా యని, కమ్యూనిస్టు దేశాలు మాత్రమే పురోగిస్తున్నయని చెందుతున్నాయన్నారు. కమ్యూనిస్టు దేశాల్లో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతున్నదన్నారు. దేశంలో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) నిత్యం పోరాడుతున్నదన్నారు. ఏ సమస్య వచ్చినా నిరంతర పోరాడేది సీపీఐ(ఎం) ఎర్రజెండానేన న్నారు. కాబట్టి వచ్చేనెలలో జరిగే పార్టీ రాష్ట్ర మహాసభల ను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశం లో, రాష్ట్రంలో సీపీఐ(ఎం)ను బలపరిస్తేనే ప్రజా ఉద్య మా లు, ప్రజలకు మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ కార్యదర్శి నాగేశ్వరరావు, సీపీఐ(ఎం)నాయకులు సుధాకర్,శ్రీనివాస్, శంకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

- నాన్న జ్ఞాపకార్థం రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తా
- 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు



నవతెలంగాణ-జోగిపేట

విశ్రాంత ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి సంక్షేమం కోసం రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందజేస్తానని అందోల్-జోగిపేట మున్సిపల్ 17వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సంఘం భవనంలో నిర్వహించిన విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ఆహాజరై ప్రసంగించారు. తమది కూడా ఉపాధ్యాయ కుటుంబమేనని గుర్తు చేశారు. తమ నాన్న ఆకుల అంజయ్య నిస్వార్థంగా, నిజాయితీగా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారని.. ఆయన తమ మధ్యలో లేకపోవడం ఎంతో బాధగా ఉందన్నారు. చిన్నతనంలో ఆయన చూపిన స్ఫూర్తితో తాను, తమ కుటుంబ సభ్యులు ప్రస్తుతం ఈ స్థాయికి చేరుకున్నామని, ఇప్పుడు ఉండి ఉంటే ఆయన ఎంతో సంతోషపడేవాడని భావోద్వేగానికి గురయ్యారు. విశ్రాంత ఉద్యోగుల కోసం తనవంతగా రూ.3 నుంచి రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందజేయనున్నట్టు తెలిపారు. ఏమి కావాలో చెబితే అది చేసి పెడతానని హామీ ఇచ్చారు. అందరూ ఆశీర్వదిస్తే తాను మరింత ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని, అందరి ఆశీర్వాదం ఉండాలని కోరారు. సమాజంలో ప్రతీఒక్కరు గురువులను గౌరవించాలని సూచించారు. డబ్బు కంటే ప్రేమ ఎంతో గొప్పదన్నారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులకు సేవ చేస్తే వారి ఆశీర్వాదంతో భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని సూచించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులను ఆయన శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో చిట్టిబాబును శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రేమ్ కుమార్, మనోహర్ ప్రసాద్, సభ్యులు వీరేశం, భూమయ్య, రామ్ రెడ్డి, నర్సింలు, పండరయ్య, రాధాకృష్ణ గౌడ్, శేఖర్, దుర్గారాం, సత్తయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ బాధితుడికి అప్పగింత



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల పరిధిలోని షాద్‌నగర్ అలియాస్ గట్టుపల్లి గ్రామానికి చెందిన మానయ్య భార్య ఈనెల 25న తన స్వగ్రామం నుంచి జోగిపేటకు వెళ్లడానికి వట్‌పల్లి మండల కేంద్రానికి ఆటోలో వెళ్లింది. అక్కడ ఆటో దిగి.. జోగిపేట బస్సు కోసం వేచి చూస్తుండగా తన ఫోన్ పోయిందని గుర్తించింది. తాను వచ్చిన ఆటో కోసం అక్కడ ఎంత వెతికినా కనిపించలేదు. దాంతో ఆమె భర్త పోలీసులను ఆశ్రయించాడు. సీఈఐఆర్ ద్వారా పోలీసులు ట్రాక్ చేసి.. రాయికోడు మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద ఉన్నట్టు గుర్తించారు. వెంటనే అతడికి ఫోన్ చేయగా.. ఆటోలో తప్పిపోయిన ఫోన్‌ను తీసుకున్నట్టు అంగీకరించి పోలీసులకు అప్పగించాడు. దాంతో ట్రైనింగ్ ఎస్సై, రైటర్ ప్రతాప్ కలిసి బాధితుడికి ఫోన్‌ను అందించారు. పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

శాంతినగర్, శ్రీనగర్‌కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా అంజిరెడ్డి





నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పట్టణంలోని శాంతినగర్, శ్రీనగర్ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా శాంతినగర్ కాలనీకి చెందిన కొండకల్ అంజిరెడ్డి ఎన్నికయ్యారు. పట్టణంలోని మంజీరా స్కూల్లో శాంతినగర్, శ్రీనగర్ కాలనీల పూర్వ ప్రెసిడెంట్ ఫైర్ నరసింహారెడ్డి, పుర పెద్దల సమక్షంలో ఆదివారం జరిగిన సమావేశంలో అంజిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా ఇంతకు పూర్వం ఫైర్ నరసింహారెడ్డి ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఎన్నికలు నిర్వహించాలని గత కొన్ని రోజులుగా కొందరు పట్టు పట్టినప్పటికీ గత ఆనవాయితీనే కొనసాగిద్దామనే ఉద్దేశంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కొండకల్ అంజిరెడ్డి మాట్లాడుతూ.. కాలనీవాసులు నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా శాంతినగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీల్లో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, అందరినీ కలుపుకొని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో కాలనీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా అంజిరెడ్డిని పలువురు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, నాయకులు బాయ్‌కాడి విజయ్, కాలనీ పెద్దలు రాజిరెడ్డి, టప్ప కుమార్ సంజీవరెడ్డి, వాజిద్ అలీ,టప్ప కృష్ణ అడ్వకేట్ నరసింహ, బెజుగం శ్రీనివాస్ గుప్తా, లడ్డు, గోవర్ధన్ రెడ్డి,, విక్రమ్, ప్రవీణ్, రవి, బాలరాజు, బాలేష్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

షాహిన్ టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన

1500 మంది విద్యార్థుల హాజరు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్, సంగారెడ్డి, సదాశివపేట్ పట్టణాల్లో ఆదివారం నిర్వహించిన షాహిన్ టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థుల నుంచి విశేష స్పందన వచ్చిందని ఆ విద్యాసంస్థల చైర్మెన్ సయ్యద్ పురఖాన్ తెలిపారు. అయా పట్టణాల్లోని షాహిద్ విద్యాసంస్థలో నిర్వహిం చిన టాలెంట్ టెస్ట్‌కు 1500 వందల మంది విద్యార్థులు హాజరు కావడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. విజయవంతం కావడానికి సహకరించిన ప్రతీఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముందే ప్రకటించిన ప్రోత్సాహకాలు అన్ని అందజేసి విద్యాపరంగా వారిని మెరుగుపరి చేందుకు అన్ని విధాల చర్యలు చేపడతామన్నారు. టాలెంట్ టెస్ట్ విజయవంతానకి సహకరించిన వివిధ సంస్థల నిర్వాహకులకు, ప్రభుత్వ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



క్రీడలు దేహానికి ఎంతో మేలు చేస్తాయి



నవతెలంగాణ-మెదక్

క్రీడలు ప్రతి ఒక్కరి దేహానికి ఎంతో మేలు చేస్తాయని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి నాగరాజు తెలిపారు.జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు మూడవ రోజు కొనసాగాయి. ఆదివారం పురుషులకు అవుట్డోర్ స్టేడియంలో మహిళలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరిగాయని యువజన క్రీడల అధికారి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ ఎస్ ఇఎ జి టి భరత్ కుమార్, పీడీలు మాధవరెడ్డి, రవి, దేవేందర్ రెడ్డి, రాజేందర్, చంద్రమోహన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టిన మాజీ చైర్మెన్

- తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మెన్ బొంది రవీందర్ గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో మాజీ మున్సిపల్ చైర్మెన్ బొంది రవీందర్ గౌడ్ సొంత నిధులతో పారిశుధ్య పనులను ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుధ్యం పేరుకుపోయిందని విమర్శించారు. పారిశుద్ధ్య పనులపై మున్సిపల్ కమిషనర్ దృష్టి పెట్టాలన్నారు. మున్సిపల్ కార్మికుల, ప్రజల సహకారంతో చేపట్టాలని సూచించారు. ఒకటో వార్డులోని పారిశుధ్య పనులను తన సొంత ఖర్చులతో జేసీబీ సహాయంతో పారిశుద్ధ్య పనులను చేపట్టి, వార్డులోని చెత్తా చెదారాన్ని పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్తార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

8వ వార్డులో ఓపెన్ డ్రైనేజీలపై నూతన పైకప్పు నిర్మాణం

- మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో ఓపెన్ డ్రైనేజీపై నూతనపై కప్పు నిర్మాణాన్ని చేపట్టినట్లు తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓపెన్ డ్రైనేజీ ఉండటం వలన ప్రజలకు దుర్వాసన రావడమే కాకుండా ప్రజలకు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నందున ప్రజల కోరిక మేరకు నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని కోడిప్యాక వెంకటేశం గుప్తా ఇంటి ముందు గల పెద్ద మోరి,పై కప్పు పనులను పరిశీలిస్తూ నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులను చేపట్టాలని కాంట్రాక్టర్‌కు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామునిగారి శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచి కొడిప్యాక వెంకటేశం, నరసింహ రెడ్డి, రవిదొర, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నగరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో రాజిరెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి హరీఫ్ హుస్సేన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గడ్డి వాము దగ్ధం



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని లింగోజీగూడ తండాలో ప్రమాదవశత్తు మంటలు అంటుకొని గడ్డివాము అగ్నికి ఆహుతైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబసభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం లింగోజీగూడ తాండకు చెందిన మాలోత్ లాల్ సింగ్ తన వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.వానాకాలం తన పొలంలో పండిన వరి ఎండు గడ్డిని, మిగతా రైతుల పొలాలలో ఉన్న గడ్డిని కూడ మిషన్ సాయంతో మోపులు కట్టించి ఒక దగ్గర వాముగా పెట్టి వర్షానికి తడవకుండా కప్పి ఉంచాడు. ఆదివారం సాయంత్రం ప్రమాదవశత్తు గడ్డి వాముకు నిప్పంటుకొని సుమారు 5 వందల మోపుల గడ్డి దగ్ధం అయినట్లు బాధితులు లాల్ సింగ్, ముత్యాలీ బోరున విలపిస్తూ తెలిపారు. గడ్డివాము దగ్ధం విషయం సమాచారం అందుకున్న నర్సాపూర్ అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసిన గాని గడ్డివాము అప్పటికే పూర్తిగా కాలిపోయి బూడిదయింది. సుమారు లక్ష రూపాయల ఆస్తినష్టం వాటినట్లు బాధితులు తెలిపారు. లాల్ సింగ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని లింగోజిగూడ, లింగోజీగూడ తండా గ్రామస్తులు కోరుతున్నారు.

తోటి స్నేహితుల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కౌడిపల్లి

తోటి స్నేహితురాలుకు ఆర్థిక ఇబ్బందుల్లో ఉండడంతో స్నేహితులు వారికి ఆర్థిక సాయం చేశారు. ఆదివారం మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన పదవ తరగతి 2001-2002 ఏడాదికి చెందిన మల్లేశ్వరి కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. గత కొన్ని రోజుల క్రితం మల్లేశ్వరి భర్త చనిపోవడంతో ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయింది. ఈ విషయం తెలుసుకున్న స్నేహితులు మల్లేశ్వరికి ఆర్థిక సహాయం రూ.35000ల నగదును అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ 22 సంవత్సరాల క్రితం చదువుకున్న స్నేహితులు ఆదుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బచ్చుల సుధాకర్, మమత, సత్తయ్య, నాగరాజు, విజయ్, కుమార్, సత్యనారాయణ, దశరథ్, విఠల్, వడ్ల వీరేశం, పాల్గొన్నారు.

నూతన వస్త్రాలంకరణ వేడుకలో ఎమ్మెల్యే




నవతెలంగాణ-రాయపోల్

మండలంలోని మంతూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దండు కనకచంద్రం- లక్ష్మి దంపతుల కుమారుడు నూతన వస్త్రాలంకరణ వేడుక ఆదివారం అనాజీపూర్ శివారులో ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ వేడుకలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని చిన్నారుడిని ఆశీర్వదించారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, మాజీ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, మాజీ కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప దయాకర్, గ్రామ అధ్యక్షులు సంతోష్, నాయకులు రామచంద్రం గౌడ్, బాగిరెడ్డి, శ్రీధర్, భార్గవ్, గురు ప్రసాద్, నరసింహారెడ్డి, దండు స్వామి, షాదుల్, కృష్ణ పాల్గొన్నారు.

మున్సిపల్ పాలకవర్గ నిర్లక్ష్యంతోనే నాగుబాయ్ మృతి

-బీజేపీ పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్




నవతెలంగాణ-గజ్వేల్

రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన నాగాబాయ్ మృతికి మున్సిపల్ పాలకవర్గం కారణమని బీజేపీ పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇందిరాపార్క్ నుంచి కోట మైసమ్మ వరకు రోడ్డు విస్తరణలో ఇల్లు సగం కోల్పోయిన వారు అందులోనే కాలం గడుపుతున్నారు. వారికి ఇప్పటివరకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించకపోవడం వల్లనే బాధితురాలు నాగుభాయ్ అనే మహిళ చలికి వర్షానికి ఓ నిండు ప్రాణం కోల్పోయింది అన్నారు. మున్సిపల్ పాలకవర్గం బాధ్యత వహించి ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. పార్టీ తరపున డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు చేప్యాల వెంకట్ రెడ్డి, మద్దురి నర్సింహా ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, మైస విజయ్, కిష్టా గౌడ్, వడ్డేపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆశావాహుల ఆశలపై నీళ్లు చల్లిన ముగ్గురు పిల్లల జీవో

- ముందుగా ముగ్గురు పిల్లలున్నా పోటీకి అర్హులే
- కొన్ని రోజుల్లోనే ముగ్గురుంటే అనర్హులే అంటు ప్రకటన



నవతెలంగాణ-మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలున్నా పోటీకి అర్హులేనంటూ ప్రకటన రావడంతో ఆశావాహుల్లో ఒక్కసారిగా ఆశలు చిగురించాయనే చెప్పవచ్చు అంతలోనే ఒక్కసారిగా అనర్హులంటూ మరో ప్రకటన రావడంతో ఆశావాహుల ఆశలపై నీల్లు చల్లినట్లైంది. అప్పటి వరకు తాము కూడా పోటీలో ఉండవచ్చనే ఆలోచనలో నుంచి ఒక్కసారిగా దూరమయ్యే పరిస్థితి నెలకొంది. ఆంధ్రప్రదేశ్‌లో అక్కడి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికలు సర్పంచ్ కాని ఎంపీటీసి, జెడ్పీటీసీ ఎన్నికల్లో అభ్యర్థులకు ముగ్గురు పిల్లలున్నా పోటీచేయవచ్చనే జీవోను తీసుకువచ్చి ఆచరణ చేపట్టింది. దాంతో అక్కడి ప్రజాప్రతినిధులలో ఎద్దఎత్తున ఉత్సాహం నింపింది. దాంతో అటు ఆంధ్రప్రదేశ్ మాదిరిగానే తెలంగాణలో కూడా ముగ్గురు పిల్లల జీవోను అమలు చేయాలనే ఆలోచనతో సీఎం రేవంత్ కూడా ఆలోచన చేసి అమలు చేయడానికి ప్రకటన చేశాడు. దాంతో పోటీకి అర్హులై ఉండి పోటీలో ఉండలేని ప్రజాప్రతినిధులు పోటీకి దూరంగా ఉండిపోతున్నారు. దాంతో ముఖ్యమంత్రి ప్రకటనతో ఆశావాహుల్లో ఒక్కసారిగా ఆశలు చిగురించాయనే చెప్పాలి. ఇప్పటి వరకు గ్రామాలలో ప్రజల్లో పలుకుబడి ఉండి ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజాప్రతినధులుగా కొనసాగుతన్న అభ్యర్థులు ఆశల్లో ఉండిపోయారు. ఇప్పటికైనా తమకు సీఎం రేవంత్‌రెడ్డి పోటీ చేయడానికి అవకాశాన్ని కల్పించారనే ఉద్దేశ్యంతో ఉన్నారు. పోటీ చేయడానికి ఉత్సాహం ఉన్నప్పటికి ముగ్గురు పిల్లలు ఉన్న వారు పోటీకి అనర్హులని చట్టం ఉండడంతో ఇప్పటి వరకు పోటీ చేయకుండా తమకు సంబందించిన వారిని పోటీలో ఉంచి గ్రామాలలో రాజకీయాలు చేస్తుండేవారు. అయినప్పటికి చట్టప్రకారం ఎవరైతే గెలుపొందారో వారు మాత్రమే ప్రభుత్వ పరంగా అర్హులు కావడంతో తాము ఎంత చేసినా వెనకుండాల్సిన పరిస్థితి నెలకొంటుందనే ఆలోచనతో మరికొంత మంది ముందుకు రాని పరిస్థితి ఉండేది. కానీ సీఎం రేవంత్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ మాదిరిగా ఇక్కడ కూడా ముగ్గురు పిల్లల నిబంధన తీసివేస్తారనే ప్రకటనతో చాలా మంది ఆశావాహుల్లో ఆశలు చిగురించాయి. దీంతోనైనా ఎన్నికల్లో పోటీచేసి నేరుగా ప్రజాసేవ చేయవచ్చనే ఆలోచనతో ఉన్నారు. కానీ ఆశావాహుల ఆశలు ఎక్కువ సేపు ఉండలేని పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముగ్గురు పిల్లలు ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనర్హులని ప్రకటన చేయడంతో ఆశావాహులు పూర్తిగా నిరుత్సాహనికి లోనయ్యారు. అప్పుడు ప్రకటన చేసి తిరిగి ఎందుకు తీసేశారంటూ కొందరు విసుక్కునే పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా ఆంధ్రప్రదేశ్ మాదిరిగా తెలంగాణలో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధనను తొలగిస్తారనే ఆలోచనలో ఉన్న ప్రజాప్రతినిధులను ఒక్కసారిగా ఆశలపై నీళ్లుచల్లిన చందంగా మారిందనే చెప్పాలి.

అంతరించిపోతున్న వ్యవసాయాన్ని ఆదుకోవాలి

- రైతులకు కనీస వేతనం ఇవ్వాలి
- సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం





నవతెలంగాణ-మెదక్

వర్షం కోసం ఎదురు చూపులు, దున్నగానే విత్తనాల సమస్య, నారు పోయగానే, రోగాల సమస్య, నాటు వేసేందుకు, కూలీల సమస్య , నాటువేసిన తర్వాత నీటి సమస్య, రాత్రింబవళ్ళు నీరు కట్టిన తర్వాత వాతావరణ సమస్య ఎంతో కష్టపడి పంట పండిస్తే గిట్టుబాటు ధర సమస్య, అదే సమయంలో కొనుగోలు సమస్య ఇలా రైతుకు ప్రతి ఏటా తప్పని తిప్పలు ప్రభుత్వాలు మారి నా, రైతుల బతుకులు మాత్రం మారడం లేదు

గిట్టుబాటు ధర సమస్య, వడ్లు కొనుగోలు కాగానే డబ్బు రాక సమస్య, విత్తన సమయం తప్పితే అతి వర్షం సమస్య, ఇలా నిత్యం రైతుకు సమస్యలే వెంటాడుతూనే ఉంటాయి. రైతుకు వచ్చిన కష్టం ప్రపంచంలో ఎవరికీ రావడం లేదనేది నగ్న సత్యం. అయినా ప్రభుత్వంలో వారు ఆదుకునేందుకు శాశ్వతమైన ప్రణాళిక లు, పథకాలు రూపొందించకపోవడం గమనార్హం . ఓట్ల కోసం మాత్రం రైతులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతులపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే రైతులకు కనీస గౌరవ వేతనం చెల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని పార్టీ రాష్ట్ర జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం, కె.మల్లేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రైతులపై ప్రేమ ఉన్నట్లు ప్రకటన గుప్పి స్తున్నాయి తప్ప వ్యవసాయం చేస్తున్న రైతులకు మాత్రం ఆదుకునే నాధుడు కరు వయ్యారన్నారు. రోజురోజుకు వ్యవసాయం అంతరించిపోతున్న నేపథ్యంలో రైతు ను రాజు చేయాలంటే ఉచితాలు ఇవ్వడం కొంతవరకు బాగానే ఉన్నా ఇవ్వడం తగ్గించి వ్యవసాయం చేస్తున్న రైతులకు కాలం కలిసి రాకుంటే కుటుంబాలను పోషించుకునేందుకు కుటుంబాలకు బుక్కెడు మెతుకులు పెట్టే విధంగా భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులు పడుతున్న కష్టాలను దృష్టిలో పెట్టుకొని దృష్టిలో పెట్టుకొని రైతులకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు రైతుబంధు ఇచ్చి చేతులు దులిపేసుకోవడం కంటే ఒక భరోసాను ప్రభుత్వాలు కల్పించాలని వారు కోరారు. ప్రతి ఏటా వస్తున్న ఆటుపోట్లకు తట్టుకొని దేశంకే అన్నం పెడుతున్న రైతులను ఆదుకోవాలని వారు కోరారు. రైతులకు కనీస వేతనం చెల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలు వురు భావిస్తున్నారు. రైతులు అనేకమంది ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఈ తరుణంలో రైతుల కుటుంబాలు ఆదుకునేందుకు సహాయం చేయడానికి ప్రభుత్వాలు రైతు బీమాను ప్రవేశపడితే దానిలో ఉన్న లోసుగులను




వెతికి ఇందుకోసం గ్రామాల్లో కొందరు అవినీతికి పాల్పడుతున్నారు. అధికారుల సహాయంతో కొందరు నాయకులు అవినీతికి పాల్పడుతున్నారు. ఈ సంఘటనలు ఇటీవల కాలంలోనే బయటపడ్డాయి. వారిపై కఠిన చర్యలు తీసుకొని నష్టపరిహారం రెట్టింపు చేయాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన రైతుల కుటుంబాలను వ్యవసాయ శాఖ అధికారులు విచారణ జరపకుండానే బీమా డబ్బులు చెల్లింపులు జరపడం పట్ల సర్వత్ర అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ప్రభుత్వ ఖజానా నుండి డబ్బులు కాజేయడం పథకాన్ని దుర్వినియోగ పరచడం నేరమే అవుతుంది. రైతు కుటుంబానికి ఎంతో కొంతమేర ఆర్థిక సాయం అందించేందుకు ప్రవేశపెట్టిన మంచి పథకాన్ని దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు ఈ విషయం తెలుసుకు న్నవ్యవసాయ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంబంధితశాఖ పోలీసు శాఖ అధికారులు విచారణ జరుపుతున్నారు. రైతులకు గిట్టుబాటు ధర పెట్టుబడి సాయం అందిస్తే సరిపోతుందని భావించే రాజకీయ నాయకులు రైతు లకు ప్రతి నెల గౌరవేతనం రూపంలో కొంచెం నగదు చెల్లిస్తే వ్యవసాయాన్ని పండుగ చేసుకునే అవకాశం ఉంటుంది. రోజురోజుకు వ్యవసాయం చేసేవారు కరువు అవుతున్న తరుణంలో ఆదుకునేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు భావిస్తున్నారు.

ప్రతి ఒక్కరైతును మోసం చేస్తున్నారు

రోజు రోజు వ్యవసాయం దిగజారి పోతుంటే పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోగా పురుగుమందుల వ్యాపారం నుంచి ప్రతి ఒక్కరూ రైతులనే నిలువునా దోచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల కోసం ప్రత్యేకమైన సర్వే చేయించి వారికి గౌరవ వేతనం చెల్లించాలని రైతులు కోరుతున్నారు. కాలం కలిసి రాకున్నా రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా ఉండాలంటే ప్రభుత్వాలు రైతుల కుటుంబాలను ఆదుకునేందుకు శాశ్వతంగా ఆదుకునేందుకు పథకాలు ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కష్టాలకు కేరాఫ్ రైతు

సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం



దేశానికి అన్నం పెట్టే రైతన్నలను దోచుకునే వారిని కఠినంగా శిక్షించడంతోపాటు శాశ్వతమైన ప్రాతిపదికన రైతులకు కనీస గౌరవ వేతనం చెల్లించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం డిమాండ్ చేశారు. రైతులను రాజులను చేస్తామన్న పాలకుల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయన్నారు.

రైతులకు రూ.5 వేల వేతనమివ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోరేంకల మల్లేశం



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.5000లు వేతనం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.మల్లేశం డిమాండ్ చేశారు. రైతులకు ఎరువులు విత్తనాలు సబ్సిడీ అందజేస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు. రైతులకు కనీస గౌరవేతనం చెల్లిస్తే పంటలు నష్టం వాటిల్లినా బతికేందుకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

ఏడుపాయల దేవస్థానం ఏం గ్రేడ్‌గా అప్ గ్రేడ్

- త్వరలోనే దేవాలయంకు అడిషనల్ కమిషనర్ నియామకం...?
- ఏడుపాయల అభివృద్ధికి సీ.ఎం, దేవాదాయశాఖ మంత్రి గ్రీన్ సిగ్నల్
- అడిషనల్ కమీషనర్ రాకతో అభివృద్ధికి సుస్థిర మార్గం
- నియోజక వర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు



నవతెలంగాణ-మెదక్

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల దేవస్థానం ఇక మీద ఏం గ్రేడ్‌గా అప్ గ్రేడ్‌గా కాబోతుందని నియోజక వర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఏడుపాయల దుర్గమ్మను దర్శించు కున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతిపాదనలు అందించామని, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు స్పందించి ఏడుపాయల దేవస్థానంను అతిత్వరలోనే ఏం గ్రేడ్‌గా అప్ గ్రేడ్‌గా తీర్చిదిద్దబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. దేవాలయంకు అడిషనల్ కమీషనర్ ఏడుపాయల దేవస్థానంకు అభివృద్ధి మరింత వేగవంతం గా చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. అడిషనల్ కమీ షనర్‌తో అభివృద్ధికి సుస్థిర మార్గంగా ఏర్పాటు అవుతుందని పేర్కొన్నారు.

వర్గీకరణ అమలు అయ్యే వరకు ఉద్యమిస్తాం

- 30న ఉదయం 11 గంటలకు నర్సాపూర్‌లో సమన్వయ సమావేశం
- ఉమ్మడి మెదక్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి మాదిగ పిలుపు



నవతెలంగాణ-తూప్రాన్

నర్సాపూర్‌లో ఈనెల 30వ తేదిన ఉదయం 11 గంటలకు జరగబోయే ఉమ్మడి మెదక్ జిల్లాల ఎంఆర్‌పీఎస్ విస్తృత స్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి మాదిగ కోరారు. మహా జననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా ఇన్చార్జ్ కళాకారుడు డప్పుల రమేష్ మాదిగ మెదక్ జిల్లా ఇన్చార్జిగా ఎంఎస్పీ నాయకులు కోళ్ల శివ మాదిగ హాజరుకానున్నారని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రధాన నాయకత్వం ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర జాతీయ నాయకులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల సీనియర్ జూనియర్ నాయకత్వం, అలాగే మండల, గ్రామస్థాయి ప్రతి కార్యకర్త హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ వర్గీకరణ అన్ని రాష్ట్రాల కంటే ముందు తెలంగాణ నే ముందుంటుందని చెప్పిన సి.ఎం రేవంత్ రెడ్డి నేడు మాట మార్చి మోసానికి పాల్పడ్డారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దీటుగా మరో యుద్ధానికి సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఫిబ్రవరి 3 న జరగబోయే మాదిగల మండే గుండె చప్పుడును వెయ్యి గొంతుల లక్ష డప్పుల భారీ ప్రదర్శన కవాత్తును విజయవంతం చేయాలని కోరారు.

కార్యకర్తలందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



నవతెలంగాణ-శివ్వంపేట

పార్టీకోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలందరిని కడుపులో పెట్టుకుని చూసుకుంటామని కాపాడుకుంటా మని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత, లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివా రం మండలంలోని దొంతి బీఆర్ఎస్ గ్రామకమిటీ ఎన్నికల సందర్భంగా జీవన్ దివ్య పంక్షన్ హాలులో మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొంతి గ్రామకమిటీ అధ్యక్షులు దివంగత సత్యనారాయణ మరణించడం బాధాకరమని ఆమె విచారం వ్యక్తం చేశారు. కార్యకర్తలకు ఏఆపద వచ్చిన ఎల్లవేళలా అండగా ఉంటామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. నూత నంగా ఎన్నికైన గ్రామకమిటీ సభ్యులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరి కృష్ణ, మాజీ గ్రంధాలయ చైర్మెన్ చంద్రాగౌడ్, మాజీ జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గౌరి వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నాగేశ్వరరావు, గూడూరు యాదగౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ లాయక్, మాజీ ఎంపీటీసీ లక్ష్మీ కుమార్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజంలో పేదవారిని ఆదుకోవాలి

నవతెలంగాణ-మెదక్

పేదవారికి సహాయం చేయాలని గ్రోస్ స్వచ్ఛంద సంస్థ సంస్థ సెక్రటరీ జాయ్ ముద్రే తెలిపారు. మెదక్ పట్టణంలో చర్చిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చర్చ్ నిర్మాత చార్లెస్ వాకర్ పాస్నెట్ మనుమల్లు వారి కుటుంబ సభ్యులు విచ్చేసారు. మెదక్ పట్టణంలోని చర్చ్ వంద ఏండ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా దాతల సహాయంతో గ్రోస్ స్వచ్ఛంద సంస్థ ఆదివారం చర్చ్‌లో పనిచేసే 130 కుటుంబాలకు నూతన ఏడాది కోసం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ముఖ్య అతితులుగా చర్చ్ నిర్మాత చార్లెస్ వాకర్ పాస్నెట్ మనుమల్లు వారి కుటుంబ సభ్యులు విచ్చేసారు.. ఈ కార్యక్రమంలో అనీ ఏడ్విన్ చర్చి సెక్రటరీ శాంసన్ సందీప్, పాలిన్, జోయల్ సామ్, మరియు ఆనంద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సంపాదనలో కొంత భాగం పేదలకు ఖర్చు చేయాలి

- సహాయం చేసే గుణం అలవర్చుకోవాలి-జర్నలిస్టు ప్రకాష్



నవతెలంగాణ-మెదక్

ప్రజలు ప్రతి ఒక్కరు తోటి వారికి సాయం చేసే గుణం అలవర్చుకోవాలని జర్నలిస్టు ప్రకాష్ తెలిపారు. ఆదివారం ప్రకాష్ ఆధ్వర్యంలో ఆదర్శ 1997,1999 బ్యాచ్ 25 ఏండ్లు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఎదురైన కష్టసుఖాలను పాలుపంచుకున్నారు. ధైర్యంగా ముందుకు సాగుతూ సంపాదనలో కొంత భాగం పేదలకు ఖర్చు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు ఆదర్శ కాలేజ్ లెక్చరర్స్ మేనేజ్మెంట్ పాల్గొన్నారని తెలిపారు. చదువుకునేటప్పుడు చదువులు ఎలా ఉండే ఇప్పుడు ఎలా ఉన్నాయంటూ జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అలాగే అప్పటి మధుర జ్ఞాపకాలు అన్నింటిని గుర్తు చేసుకుంటూ ఆదర్శ కాలేజీలోనే ఇదే మొదటి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవడం ఇదే మొదటి సారన్నారు. ఆదర్శ కళాశాల అప్పటి యాజమాన్యం రంగాచారి, సింహ్మారెడ్డి, నరేందర్‌లు మాట్లాడారు. గురువులు మన పట్ల ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎంపీసీ, బైపీసీ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పాట్నా హైకోర్టు న్యాయమూర్తికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-కొండపాక



బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నా హైకోర్టు న్యాయమూర్తి గున్ను అనుపమా చక్రవర్తి సిద్దిపేట జిల్లాకు విచ్చేసిన సందర్భంగా హరిత మినర్వా హెూటల్‌లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి మొక్కను అందజేశారు. రాష్ట్రంలో పలు దేవాలయాలను సందర్శించనున్న నేపథ్యంలో మార్గమధ్యలో హరిత హెూటల్‌లో అల్పాహారం, తేనీటి విందు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ న్యాయమూర్తి దంపతులకు ఎంతో ఖ్యాతిగాంచిన నాకాషి చిత్ర కళ, శైలి కృత రూప ప్రాముఖ్యతను తెలుపుతు చేర్యాల పెయింటింగ్‌ని బహుమతిగా అందజేశారు.

నవతెలంగాణ

సిద్దిపేట

సోమవారం | 30 డిసెంబర్ 2024 | www.navatelangana.com

మార్కెట్ వైస్ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బంక చందును ఆదివారం హైదరాబాద్ ఏఎంఐజీఓఎస్, ఐఏఎస్ ట్రైనింగ్ విద్యా సంస్థ అధినేత ముస్కు రమణ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సురేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములపై చర్యలు తీసుకోవాలి

-డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

నవతెలంగాణ-గజ్వేల్



దళిత ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన అయ్యప్ప స్వాములపై చర్యలు తీసుకొవాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు డిమాండ్ చేశారు. ఆదివారం గజ్వేల్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న రాములు పాఠాలు బోధిస్తున్న సందర్భంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న అయ్యప్ప మాల వెసుకున్న విద్యార్థికి కాలు తాకినదనే సాకుతో అయ్యప్ప స్వాములు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడిపై దాడి చేసి పిల్లవాడి కాళ్ళు మొక్కించడం హేయమైన చర్య అన్నారు. అయ్యప్ప స్వాముల ముసుగులో పథకం ప్రకారం దాడి చెసిన వారి పై కేసులు నమోదు చేయాలని వేణు డిమాండ్ చేశారు. పోలీసులు సుమోటగా కేసులు నమోదు చేయాలని కోరారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంకు ఏర్పాట్లు

-రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.శ్రద్ధానందం

నవతెలంగాణ-సిద్ధిపేట



డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సిద్దిపేట రీజినల్ సెంటర్‌లో డిగ్రీ, పీజీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పేరుతొ ఒక చోటికి తీసుకోని రావాలని స్టడీ సెంటర్ భావిస్తోందని రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం శ్రద్ధానందం తెలిపారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ, పీజీ పూర్తి చేసిన చాలా మంది ఉన్నత స్థానాలలో ఉన్నారని, రెగ్యులర్ విద్యార్థుల మాదిరిగా ఒక వేదిక వద్ద కలవలేక పోతున్నారని, సిద్దిపేట రీజినల్ సెంటర్‌లో పూర్వ విద్యార్థులందరితో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం కోసం ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇక్కడ విద్యాభ్యాసం పూర్తి చేసిన వారు మిగితా వివరాలకు 9704425028 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో పర్యాటక కేంద్రాల సందర్శన


నవతెలంగాణ-గజ్వేల్



టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ కన్వీనర్ జే శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీపీటీఎఫ్ ఉపాధ్యా కుటుంబ సభ్యులు గజ్వేల్ జోన్ సుమారు 70 మంది సభ్యులతో నాలుగు బస్సుల్లో బాసర, ఆలిసాగర్ సందర్శించారు. ఆదివారం ఈ ఆత్మీయ కలయిక ఉపాధ్యాయుల మానసిక ఉల్లాసానికి తోడుపడ్డాయని ఆయన అన్నారు. ఈ హల్లాద కరమైన యాత్రను టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ డిచ్పల్లిలో స్వాగతం పలికారు. ఉపాధ్యాయ కుటుంబాలకు అభినందనలు తెలిపారు అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి యాత్రల వల్ల ఉపాధ్యాయ కుటుంబాల్లో స్నేహభావం, సేవగుణం పెంపొందుతాయని చెప్పారు. ఈ యాత్రలో సీనియర్ నాయకులు రామచంద్రం రాజులు ,ఎల్లయ్య ,జోన్ పరిధిలోని మండలల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ హిందూ పరిషత్ మండలాధ్యక్షుడి నియామకం

నవతెలంగాణ-బెజ్జంకి



రాష్ట్రీయ హిందూ పరిషత్ మండలాధ్యక్షుడిగా మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన బండిపెల్లి సత్యనారాయణ నియమించినట్లు కరీంనగర్ జిల్లాధ్యక్షుడు బండి అఖిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లాధ్యక్షులకు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

అబాకస్ పోటీల్లో సెయింట్ జోసెఫ్ ప్రతిభ



-ఉత్తమ బహుమతి సాధించిన సాయి ప్రసన్న

నవతెలంగాణ-బెజ్జంకి

కరీంనగర్ పట్టణంలోని విశ్వం ఎడ్యూటెక్, గామా అధ్వర్యంలో నిర్వహించిన అబాకస్ వేదిక్ గణిత జోనల్ లెవల్ పోటీల్లో ఆదివారం మండల పరిధిలోని బేగంపేట గ్రామ సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చారని సిస్టర్ షాలిని తెలిపారు.సెయింట్ జోసెఫ్ పాఠశాల నుంచి సుమారు 10 మంది విద్యార్థులు అబాకస్ వేదిక్ గణిత పోటీలకు హజరవ్వగా సాయి ప్రసన్న(7వ,తరగతి)ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతితో పాటు ప్రశంస పత్రం, మరో ఇద్దరు విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు సాధించారని సిస్టర్ షాలిని తెలిపారు. పోటిల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను బోధన సిబ్బంది అభినందించినట్లు షాలిని వెల్లడించారు.

స్కూల్ యాజమాన్యంను పరామర్శించిన ఎమ్మెల్యే


నవ తెలంగాణ-మిరుదొడ్డి



గోల్కొండ స్కూల్ యాజమాన్యంను పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో గోల్కొండ స్కూల్‌కి చెందిన స్కూల్ వ్యాన్ ప్రమాదవశాత్తు తగలబెట్టడం దురుష్కరమన్నారు. దుండగులను వెంటనే పట్టుకుని వారిపై చర్య తీసుకునే విధంగా కృషి చేస్తారని తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ పంజాల కవిత శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు రవి బాలకిషన్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

అత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలి

- మాదిగ జేఏసీ కన్వీనర్ పోన్నాల కుమార్ మాదిగ



నవతెలంగాణ-మర్కుక్

మాదిగల చిరకాల అక్షాంక్ష ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వేంటనే అమలు చేయాలని మాదిగ, మాదిగ ఉప కూలల అత్మీయ సమ్మేళనం జేఏసీ కన్వీనర్ పోన్నాల కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన మర్కుక్‌లో మాదిగ ,మాదిగ ఉప కూలల జేఏసీ కన్వీనర్ మొండి బిక్షపతి, కో కన్వీనర్ మర్కుక్ మాజీ సర్పంచ్ కర్రోల్ల నర్సింలుతో కలసి గజ్వేల్ పట్టణంలోని పీఎన్ఆర్ పంక్షన్ హాల్‌లో జనవరి 5న నిర్వహించే మాదిగ, మాదిగ ఉప కూలల అత్మీయ సమ్మేళన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, ప్రోపేసర్ కాసీం, బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న తదితరులు హజరు కానున్నట్లు వారు తెలిపారు. మండలంలోని ప్రతి మాదిగ, మాదిగ ఉపకూలలు ఇంటికో డప్పుతో గజ్వేల్‌కు బయలుదేరి మాదిగ, మాదిగ ఉప కూలల అత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులున్నారు

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ముందడుగు

- మార్కెట్ పాలకవర్గం ప్రత్యేక దృష్టి




నవతెలంగాణ-గజ్వేల్

. గజ్వేల్ పట్టణంలో వేజ్ నాన్ వెజ్ మార్కెట్ వద్ద చిరు వ్యాపారుల కోసం కాంప్లెక్స్ మడిగలు నిర్మించేందుకు ఇటీవల ఏర్పడ్డ మార్కెట్ కమిటీ పాలకవర్గం ముందడుగు వేసింది. సంబంధిత శాఖ అధికారులతో ఇటీవల వేజ్, నాన్ వెజ్ మార్కెట్ను సందర్శించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కావలసిన ప్రతిపాదన చేసి అధికారులకు అందజేశారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతో మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్‌తోపాటు పాలకవర్గం ప్రత్యేక దృష్టి పెట్టి స్థానిక చిరు వ్యాపారులకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి వారికే చెంద విధంగా ఉండాలని పాలకవర్గం భావిస్తుంది. చాపల మార్కెట్ నుంచి బస్టాండ్ సమీపంలో దాదాపు 120 వరకు గదులు పడే అవకాశం ఉంది.

గతంలో..

1999లో టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణం పునాదులు వేసినప్పటికీ కొందరు నాయకులు అడ్డుపడి తొలగించారని వ్యాపారులు గుర్తు చేస్తున్నారు. మార్కెట్ కాకముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉండటంవల్ల కళాశాల యజమాన్యంతో పాటు కొందరు రాజకీయ పార్టీ నాయకులు అడ్డుకోవడం వల్ల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం బేస్మెంట్ లెవల్ లోనే తొలగించారు. ఇంద్ర పార్క్ నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకు కొందరు చిరు వ్యాపారులు ఉపాధి పొందుతున్నప్పటికీ ట్రాఫిక్ నిబంధనలు అడ్డు వస్తున్నాయి.సమీకృత మార్కేటు ఉన్న దాంట్లో చిరు వ్యాపారలకు ఉపయోగం లేదు. దీంతో చిరు వ్యాపారులకు ప్రత్యేక మడిగలు నిర్మించినట్లయితే ఉపాధి పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం మజీద్ వద్ద ముస్లిం మైనార్టీలు కాంప్లెక్స్ నిర్మాణం చేసి చిరు వ్యాపారులకు అద్దెకు ఇచ్చారు. సంబంధిత శాఖ అధికారులతో చర్చించి గదులు నిర్మాణ విషయంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టి పెట్టారు.

నర్సారెడ్డి కృషితో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం



మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కృషితో చిరు వ్యాపారులకు పేదలకు ఉపాధి అవకాశాలను కల్పించేందు కు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కావలసిన పరిపాలనలో ప్రభుత్వానికి పంపడం జరిగింది. సంబంధిత శాఖ అధికారులు ఇటీవల పర్యటించి కాంప్లెక్స్ నిర్మాణానికి అంగీకరించారు. త్వరలోనే షాపింగ్ కాంప్లెక్స్‌కు పునాది పడుతుంది. దీనికి ప్రజల సహకారంతో ముందుకు వెళుతున్నాం. సంబంధిత మంత్రులకు ఇప్పటికే అందించాం.

-చైర్మెన్ నరేందర్ రెడ్డి

విద్యార్థి పోరాటాల వేగుచుక్క 'ఎస్ఎఫ్ఐ'

- జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు





నవతెలంగాణ-గజ్వేల్

విద్యార్థి ఉద్యమాల పోరాటాల, వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు అన్నారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ వేడుకలు గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆముదాల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్ పాల్గొన్నారు. అనంతరం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో ఉన్న ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు. ప్రయివేట్ , కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సమస్యలను బాగుచేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కార్యదర్శికోనేరు ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు తాడూరి భరత్ కుమార్, గజ్వేల్ పట్టణ నాయకులు, అభికృష్ణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా ఆడెపు చంద్రయ్య



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన ఆడెపు చంద్రయ్యను తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ నియమించారు. హైద్రాబాద్‌లోని హయత్ నగర్ ధనుంజయ గార్డెన్‌లో ఆదివారం జరిగిన రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవం సందర్భంగా నియామక పత్రాన్ని చంద్రయ్యకు రాష్ట్ర అధ్యక్షులు అందజేశారు. తనను రాష్ట్ర కమిటీలోకి తీసుకున్న పెద్దలకు చంద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి జాతి శ్రేయస్సు కోసం, చేనేత వృత్తి పరిరక్షణ, వివిధ వృత్తుల్లో ఉన్న పద్మశాలిల ఉన్నతి, సంక్షేమం కోసం పాటుపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా సలహాదారు గోనె కిషన్ రావు, కార్యవర్గ సభ్యులు సిరిముల్ల రవీందర్, తులసి దాస్, పట్టణ అధ్యక్షులు దూడెం వెంకటేశం, కార్యదర్శి నాగుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం పని చేయాలి

- వైశ్య కార్పొరేషన్ చైర్మెన్, రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా విభాగం కోశాధికారి కాల్వ సుజాత

నవతెలంగాణ-సిద్దిపేట

ఆర్య వైశ్యులు ఎన్ని సంఘాలు ఏర్పాటు చేసుకున్న చివరికి ఆర్యవైశ్యులు అభివృద్ధి కోసమే పని చేయాలని ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మెన్, రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా విభాగం కోశాధికారి కాల్వ సుజాత సూచించారు. ఆదివారం పట్టణంలో తెలంగాణ ఆర్యవైశ్య విద్యావంతుల వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం వైభవంగా జరిగింది. నూతన కమిటీ సభ్యులతో ఆమె ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ సంస్థను ఏర్పాటు చేసుకోవాలని, రాష్ట్రంలో రాజకీయంగా వెనుకబడిన వారు వైశ్యులు మాత్రమేనని అన్నారు. పార్టీలకు అతీతంగా ఆర్యవైశ్యులుగా మనమందరం సహకారం చేసుకుందామని, కొత్తగా వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కావడం, కొత్త కార్పొరేషన్‌కు పెద్ద ఎత్తున ఫండ్స్ తీసుకరావడానికి కృషి చేస్తా అని అన్నారు. అందరి సూచనలు, సలహాలు తీసుకొని వైశ్యుల కోసం హాస్టల్స్, కోచింగ్ సెంటర్లు, స్కాలర్షిప్ ల కోసం ప్రయత్నం చేస్తానని అన్నారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. టీఏవీవీ అధ్యక్షులుగా చంద్ర ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా శ్రీనివాస్, అదనపు ప్రధాన కార్యదర్శిగా పవన్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఐత నాగరాజు, ఇతర సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు గంప శ్రీనివాస్, చింత రాజు, బాల రాజేశం, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-కొండపాక

మండలంలోని దుద్దెడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకొని పదిహేనేళ్ల జీవిత ప్రయాణం తర్వాత 2008-09 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు ఆదివారం కలుసుకొని ఆత్మీయ పలకరింపులు, ఆనందోత్సాహాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. 10వ తరగతి పూర్తి చేసి 15 ఏళ్లయినా సందర్భంగా సంబరాలు చేసుకొని విద్య నేర్పిన గురువులకి సన్మానం చేసి గౌరవించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు గాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకట కృష్ణ శర్మ, గోనె రమేష్‌లు మాట్లాడుతూ.. 15 ఏండ్ల తర్వాత తమను పిలిచి నాటి జ్ఞాపకాలను గుర్తు చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడంలో చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు విద్యాబోధన చేసి వారిని సన్మార్గంలో నడిపించడానికి కృషి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు అందరూ కలిసి తమ గురువులను గౌరవించి శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు. పూర్వ విద్యార్థులు దాదాపు 15 ఏండ్ల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో చేసిన చిలిపి అల్లరి పనులను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహబూబ్ అలీ, విజయ భాస్కర్, మానయ్య, చంద్ర శేఖర్, బాల ప్రసాద్, విజయ భాస్కర్, బాల శ్రీను, అరుణోదయతో పాటు సుమారు100 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.



గజ్వేల్ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్, గజ్వేల్

గజ్వేల్ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఆదివారం ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా బెజగామ నాగేందర్ రావు, దేశపతి శంకర శర్మ అధ్యక్షునిగా, రేబల్లి రవీందర్ రావు ప్రధాన కార్యదర్శిగా, రాయారావు విశ్వేశ్వర రావు, రాయప్రోలు వేంకటేశ్వర శర్మ ఉపాధ్యక్షులుగా సహాయ కార్యదర్శిగా రామదత్తూ, వరదాచార్యులు, కోశాధికారిగా విఠల కృష్ణ మూర్తి శర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో మాజీ గజ్వేల్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు హనుమంతరావుతో సహా, ముఖ్య అతిథిగా తెలంగాణ కరణం నియోగి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండారు రాం ప్రసాద్‌రావు, బండారు శైలజా, మాజీ బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి బండారు రాం ఫణి ధర రావు హాజరయ్యారు. నూతన కార్యవర్గానికి ప్రముఖ పత్రిక విశ్లేషకులు బండారు రాంమోహన్ రావు, దర్శనం శర్మ అభినందనలు తెలియజేశారు.



మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ అయిలేని శంకర్ రెడ్డి, తండ్రి హనుమంత రెడ్డి మరణించగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, ఐలేని మల్లికార్జున్ రెడ్డి, సయ్యద్, ఇందిరాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.



కన్నుల పండుగగా కొమురవెల్లి మల్లన్న కళ్యాణం

- అంగరంగ వైభవంగా ఏర్పాట్లు
- భారీగా హాజరైన భక్తజనం
- పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన అర్చకులు





నవతెలంగాణ-కొమురవెల్లి

రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కొమురవెల్లి మల్లన్న స్వామి కళ్యాణ వేడుక కన్నుల పండుగగా జరిగింది. ఆదివారం కొమురవెల్లిలో తోటబావి వద్ద మల్లన్న కళ్యాణ వేదికపై మల్లికార్జున స్వామి నామస్మరణతో మార్మోగింది. ఈ కళ్యాణ వేడుకలను వీక్షించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 25వేల మంది భక్తులు వచ్చారు. ఆలయ గర్భగుడిలో ఉదయం 9 గంటలకు మూల విరాట్‌కు కళ్యాణం నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో ఊరేగింపుగా మేళాతాళలతో తోటబావి వద్ద వున్న మల్లన్న కళ్యాణవేదికకు చేర్చారు.

స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పణ

ప్రభుత్వం తరుపున మల్లికార్జున స్వామికి మూత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను ఆనవాయితీ ప్రకారం రాష్ట్ర మంత్రులు సమర్పించాలి కానీ మన్మోహన్ సింగ్ సంతాపదినాలు ఉండటంతో కల్యాణానికి హజరు కాక పొవడంతో ఆలయ అర్చకులే సమర్పించారు.జనగామ ఎమ్మెల్యే పల్లా, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి జనగామ డీసీసీ అధ్యక్షులు, కొమ్మూరి ప్రతాప్ రెడ్డిలు స్వామి వారి కళ్యాణ తంతును వీక్షించారు.

వీరశైవ ఆగమ శాస్త్రప్రకారం.

వీరశైవ ఆగమ శాస్త్ర సాంప్రాదాయం ప్రకారం మహాదేవుని వంశస్తులు, పడిగన్న గారి వంశస్థులు శ్రీమల్లికార్జున స్వామికి బలిజ మేడలమ్మ,గొల్లకేతమ్మ అమ్మవార్లకు పట్టు వస్త్రాలు,పుస్తేమట్టెలు,ముత్యాల తలంబ్రాలు, ఒడిబియ్యంను ఊరేగింపుగా మేళాతాళాలతో వేదికకు చేర్చారు. దీంతో మల్లన్న కళ్యాణవేడుకలు మొదలైయ్యాయి.



కాశీ పీఠాధిపతి పర్యవేక్షణలో

శ్రీమల్లికార్జున స్వామి కళ్యాణాన్ని కాశీ పీఠాధిపతి జగద్గురు 1008 మల్లికార్జున విశ్వరాధ్య శివాచార్య మహాస్వామి పర్యవేక్షణలో నిర్వహించారు. ఆలయ గర్భగుడిలో మల్లన్న మూల విరాట్ వద్ద వదువులు బలిజ మేడలమ్మ, గొల్లకేతమ్మల తరుపున మహాదేవుని వంశస్తులు మహాదేవుని భాస్కర్ దంపతులు, వరుడు శ్రీమల్లికార్జున స్వామి తరుపున పడిగన్నగారి వంశస్తులు పడిగన్నగారి అంజయనేయులు దంపతులు పెళ్లి పెద్దలుగా, భక్తుల జయజయద్వానుల మధ్య మధ్యాహ్నం 12.28గంటలకు పరిణయమాడారు. స్వామి వారి కల్యాణాని తిలకించేందకు జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో పాటు జిల్లా అధికారులు హజరైయ్యారు.